# మూడు పువ్వులు 3

సోమనాథానికి వాళ్ళనాన్న ఉత్తరంరాశాడు. ఆ ఉత్తరంలోని సంగతులు అతనికి చికాకు కలిగించాయి. హిస్టరీ లెక్చరర్ క్లాసు తీసుకోలేదు. కాంటీన్‌లో టీ తాగి వేపచెట్టుక్రింద కూచుని చూస్తున్నాడు సోమనాథం. తండ్రి రాసిన ఉత్తరం తీసి తిరిగి చదువుకున్నాడు. దూరంగా సరోజ, రామారావు నవ్వుతూ నడుస్తూ వెళ్తున్నారు. చిరునవ్వు లంది పువ్వుకుంటూ, చూపుల్లో కోరికలు చిప్పిల్లగా, ఆప్యాయత వొళ్ళు చుట్టూ అలుముకోగా హాయిగా వెళ్తున్నారు. ఆమె అతని కోసమే ముందుజడల్లో రెండు గులాబీలు తురుముకొచ్చింది. అతగాడు వైట్ షర్టుమీద బ్లూ వైప్ ఆమెకిష్టమని వేసుకొచ్చాడు. కాలేజీలో అడుగు పెట్టానే వాళ్ళిద్దరూ ఒకళ్ళకోసం మరొకరు వెతుక్కుంటారు. ఒకళ్ళకోసం ఒకరు అందంగా అలంకరించుకొని వస్తారు. కళ్ళతో పలకరించుకొంటారు. చూపులో పరామర్శించు కుంటారు.

మరి తనో ... సోమనాథానికి తండ్రి రాసిన ఉత్తరం కాళ్లో విరిగినముల్లులా కలకవేస్తోంది. ఆ ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చింపేశాడు. ఆ చిరిగిన కాగితం ముక్కలు ఒక్కొక్కటే గాలికి ఎగిరిపోతున్నాయి. చిరిగిన కాగితం ముక్కలాంటిదే తన బతుకు.

పంటక్కా అత్తవారింటికెళ్ళమనికట్నంనంగతి గట్టిగా అడగమని తండ్రి ఆదేశం. తనకి నిండా ఇరవై రెండేళ్లు రెండేళ్ళ క్రితమే తనకో పెళ్ళాన్ని చుట్టబెట్టారు. అదింకా మాసిపోయిన గౌనులో పదేళ్ళ చిప్పకగూళ్ళు కట్టుకుంటోంది. దానికి పన్నెండో ఏడు. పేరు సుబ్బలక్ష్మి.

సోమనాథం తనకు తానై జీవితంలో ఏదీ నిర్ణయించుకోలేడు. ఎవరో వెనకనుండి చక్రం తిప్పుతూ 'నడు నడు' అంటే ఆ ప్రకారం జీవితం నడిచింది.

హైస్కూల్లో తండ్రి కాంపోజిట్ లెక్కలు తీసుకోమన్నాడు. సోమనాథానికి లెక్కలంటే చిరాకు. లెక్కల్లో తప్పాడు. కాలేజీలో సాహిత్యం చదువుకుందామనుకున్నాడు. సోమనాథం పిన తండ్రి హిస్టరీ ట్యూటర్ కాబట్టి హిస్టరీ తీసుకో మన్నాడు. ఇంతే కాకుండా ముక్కూ మొహం తెలియని ముక్కుపచ్చలారని మేనత్త కూతురు సుబ్బలక్ష్మి మెళ్ళో ఓ వేసంగి శెలవల్లో తాళికట్టమన్నారు. కట్టేశాడు. తనబతుకు తనదికాదు. ఎవరో నిర్ణయాలు చేస్తారు. తను అనుభవిస్తాడు. తనకి లెక్కలు, హిస్టరీ, సుబ్బలక్ష్మి ఏవీ పడవు కాని తన యిష్టాయిష్టాలతో పని లేదు.

ఎవరి ఇష్టాంతో పనిలేనిదీ తను స్వతంత్రంగా చేయగలిగింది ఒక్కటే. అది గొంతెత్తి పాడటం. సోమనాథంగొంతు భగవంతుడిచ్చిన వరం. సాధనచేసి గొప్ప గాయకుడవాలని అతని కోరిక. కాలేజి పాటల పోటీల్లో అతను పాల్గొని మొదటి బహుమతి గెల్చుకున్నాడు. పాట పాడుతున్నంతసేపూ జనమంతా బొమ్మల్లా అయిపోయారు. అలా అయిపోయిన బొమ్మల్లో అందమైన బొమ్మ సీత. సోమనాథం బహుమతి తీసుకొని వస్తుంటే సీత పలకరించింది. చాలా గొప్పగా పాడారండి.



* భాస్కర్‌కుమార్ *

సోమ గిజగిజ ... గాఢ నిద్రలో వున్న డాక్టర్ మేలుకొని వినగా వచ్చారు.

"ఏమేంలేదు డాక్టర్ నిద్ర పట్టడం లేదు. మీ బిల్లు తల్చుకున్నకొద్దీ గాబరా బాధ ఎక్కువై నిద్ర పట్టడం లేదు. మీ బిల్లు ఇప్పట్లో ఇవ్వలేను" అన్నాడు అవతలి మనిషి.

".......ఆ ముక్కలు ఇప్పుడే చెప్పాలటయ్యా. ఇహ రాత్రి తెల్లవారు నాకెలా పడుతుందయ్యా నిద్ర." అన్నాడు డాక్టర్ విరాగ్గా కోపంతో.

పాడి పాడి మాటల్లో తన గానం ఎంత గొప్పదో తనెంత గొప్పవాడో చెప్పింది.

ఆ రాత్రి సోమనాథునికి నిద్ర పట్టలేదు. కళ్ళ ముందు సీత కన్పించింది. ఎంతో సంసార పక్షంగా వెంగు తిప్పి కప్పుకుంటుంది. ఆమెకి అందమైన గొంతుక వుంది. ఎందుకో సీతంటే ఎక్కడలేని అభిమానం పుట్టుకొచ్చింది సోమనాథానికి. చామన చాయగా బహు సామాన్యంగా కన్పించే సీతకీ తనకూ ఎక్కడో లంకె వుందనీ, తన జీవితం ఆవిడ బతుకుతో కలిసి మెలేసుకుపోతే దివ్యంగా

సత్యం శంకరమంచి

# గతాలు స్వగతాలు

... అనిపించింది.

ఆ మర్నాడు లైబ్రరీ దగ్గిర సీత కన్పించింది. చిరునవ్వుతో పల్కరించింది సోమనాథాన్ని. సోమనాథం తన చికిలి కళ్ళతో ఆశగా నవ్వాడు. సాయంత్రం వాళ్ళింటికి టీకి పిలిచింది. సోమనాథం సంబరంతో వొప్పుకున్నాడు. సీతవాళ్ళింటికి మూడే గదులు. స్వాలు పేట్టమైన తండ్రి ట్యూషన్లు చెప్పుకునే మొదటిగది. రెండవది పడకగది. మూడోది వంటిల్లు. సోమనాథం వెళ్ళేటప్పటికి సీత తండ్రి ఎవరో ఇద్దరు కుర్రాళ్ళకి, ప్రైవేటు చెప్తున్నాడు. తను అలా లోపలికి వెళ్ళగానే తనకోసమే ఎదురు చూస్తున్నట్టు సీత ఎదురొచ్చింది. సీత మొదురాకుపచ్చచీర కట్టుకుంది. ముందుకు వేసుకున్న జడలో సంపెంగి గుబాళిస్తోంది. సీత వెనుకాల కోమలని చూసి సోమనాథం ఆశ్చర్యపోయాడు. కోమలి కలవారి పిల్ల. కాలేజీకి కార్లో వస్తుంది. తన పాటంటే కోమలకి చాలా ఇష్టమని ఆక్షణం దాకా సోమనాథానికి తెలియదు.

మధ్యగదిలో మంచంమీద కూర్చున్న సోమనాథానికి టీ యిచ్చింది సీత. సోఫాలు ఫ్లవర్‌వాజ్‌లు లేవనిపించలేదు సోమనాథానికి. అవన్నీ లేకపోవటమే సోమనాథానికి హాయిగా ఉంది.

ఎంచేతంటే తనింట్లోనూ లేవు. కనుక మరో మంచం వాల్చుకుని సీత, కోమల కూర్చుని కబుర్లు మొదలెట్టారు. సీత ఏదనుకుంటుందోనని కోమల తక్కువ మాట్లాడుతోందనిపించింది సోమనాథానికి. ముందు గది తలుపు మూసేసి తన్ని ఓ పాట పాడమన్నారిద్దరూ. సోమనాథం కొంచెంసిగ్గుపడ్డాడు. సీతని పాడమన్నాడు. సీత సంకోచం లేకుండా గొంతువిప్పి పాడింది. ఆ పాడే తీరులో తనికిష్టమైన వాడి కోరిక తీర్చటంకోసం సంకోచం లేకుండా పాడటం కన్పించింది. ఆ తర్వాత ఎవరూ అడక్కుండానే సోమనాథం పాడాడు. పాట తర్వాత పాట వరసగా పాడాడు.

గంట గడిచాక సీత తండ్రి ముందుగది తలుపు తోసుకుని ఆ గదిలోకి వచ్చినప్పుడు వాళ్ళు తిరిగి ఈ లోకంలోకి వచ్చారు. ముగ్గురూ లేచారు. సీత కళ్లు తృప్తితో వెలిగిపోతున్నాయి. కోమలి కళ్లు ఆశగా చూస్తున్నాయి. సోమనాథం పాశుపతం సాధించిన అర్జునుడిలా నవ్వాడు. కోమల సోమనాథాన్ని వాళ్ళింటి దగ్గిర తన కార్లో డ్రాప్ చేసి మృదువుగా అతని చేతివేళ్ళు తాకింది.

వేపచెట్టుకింద ఇంకా వోణీలు వేసుకోటంతెలీని పన్నెండేళ్ళ ముక్కు చీమిడి సుబ్బలక్ష్మిని భార్యగా గుండెలో ప్రతిష్ఠించుకుని, 'చెల్లీ సీతా' 'చెల్లీ కోమలా' అనుకుంటూ దావుదమని చేతుల్లో ముఖం దాచుకున్నాడు సోమనాథం. ★

Source: Press Academy Website, Pragathi Patrika, December 1969

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan
http://www.maganti.org/